# భారత రాజ్యాంగం

## ప్రస్తావన

భారతదేశ ప్రజలమైన మేము, భారతదేశాన్ని [1][సార్వభౌమ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర] వ్యవస్థగా తీర్చిదిద్దడానికి చిత్తశుద్ధిగా తీర్మానించి ప్రజలందరికి,

సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని;

ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో, ఆరాధనలో స్వేచ్ఛను;

అందరికీ హోదాను, అవకాశాలను, పెంపొందించే సమానత్వాన్ని;

వ్యక్తి గౌరవాన్ని, [2][జాతి ఐక్యతను మరియు సమగ్రతను] నిర్ధారించే సౌభ్రాతృత్వాన్ని;

కలిగించడానికి మా రాజ్యాంగ సభలో 26 నవంబర్ 1949 నాడు ఈ రాజ్యాంగాన్ని స్వీకరించి, చట్టరూపం కల్పించి మాకు మేము సమర్పించుకుంటున్నాము.

---

1. రాజ్యాంగ (నలభై రెండవ సవరణ) చట్టము, 1976 యొక్క 2వ సెక్షన్ ద్వారా "సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్ర" అను వాటికి బదులుగా 03.01.1977 నుండి ఉంచబడినది.
2. రాజ్యాంగ (నలభై రెండవ సవరణ) చట్టము, 1976 యొక్క 2వ సెక్షన్ ద్వారా "జాతీ యొక్క ఐక్యత" అను వాటికి బదులుగా 03.01.1977 నుండి ఉంచబడినది.